యధేచ్ఛగా బ్లాక్ టిక్కెట్ల దందా !

-బడాబాబులే సూత్రదారులు -మ్యాచ్ టిక్కెట్లు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

ఉప్పల్‌లో పోలీసులు స్వాధీనం చేసుకున్న ఐపిఎల్ మ్యాచ్ టిక్కెట్లు దృశ్యం.

ఉప్పల్, మార్చి 22 ప్రభాతవార్త : ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో టాటా ఐపిఎల్ ట్వంటీ -20 క్రికెట్ మ్యాచ్ బ్లాక్ టిక్కెట్లు దందా యధేచ్ఛగా సాగుతుంది. బడానేతలు, ఉన్నతాధికారుల సాక్షిగా కొందరు సిబ్బంది బ్లాక్ టిక్కెట్ల వ్యాపారాన్ని మూడుపువ్వులు, ఆరుకాయలుగా సాగిస్తున్నారు.ఉప్పల్ స్టేడియంలో ఈనెల 23 నుంచి వచ్చే మే 21 వరకు ఐపిఎల్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. స్టేడియంలో గతంలో కంటే భిన్నంగా ఈసారి ఐపిఎల్ మ్యాచ్‌లకు భారీ ఏర్పాట్లు చేశారు. ఐపిఎల్‌లో ఇది 11వ సీజన్ కావడంతో దీన్ని ప్రత్యేకంగా తీసుకుని స్టేడియంలో ప్రేక్షకులకు వినోదాన్ని జరిగే ఐపిఎల్ ట్వంటి - 20 క్రికెట్ మ్యాచ్ ప్రారంభ వేడుకలు కూడా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో సుమారు 39 వేల మంది ప్రేక్షకులు మ్యాచ్ చూసేందుకు వీలు ఉంది. ఇందులో బిసిసిఐ, ఐపిఎల్ ప్రతినిధులకు 710, హైదరాబాద్ క్రికెట్ అసోసియేశన్‌కు 5051 టిక్కెట్లు, సన్‌రైజర్స్ నిర్వహకులకు 31,200 టిక్కెట్లు కేటాయించారు. ఐపిఎల్ నిర్వహకులకు 20శాతం, ప్రాంచైస్‌లకు 80 శాతం టిక్కెట్లను నిబంధనల ప్రకారం కేటాయించారు. టిక్కెట్ల రేట్లు రూ.300 నుంచి రూ.పది వేల వరకు ఉన్నాయి. వీటిలో తక్కువ రేటు ఉన్న టికెట్లకు అధికంగా డిమాండ్ ఉండగా, మిగతా టిక్కెట్లు కేవలం ఉన్నత వ్యక్తులే కొనుగోలు చేస్తున్నారు.రూ.300 టిక్కెట్లు 13వేలు ఉండగా, రూ.500 టిక్కెట్లు 13వేల టిక్కెట్లు ఉన్నాయి. మరో 11వేల టిక్కెట్లు వివిధ రేట్లలలో ఉన్నాయి. నగరంలోని పలు ప్రాంతాల్లో మ్యాచ్ టిక్కెట్లు విక్రయిస్తున్నట్లు ప్రకటించినాఎక్కడాటిక్కెట్లు దొరకకపోవడంతో ప్రేక్షకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సన్‌రైజర్స్ నిర్వహకులు టిక్కెట్ కౌంటర్ ప్రారంభించిన గంట తర్వాత టిక్కెట్లు లేవంటూ బోర్డు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. మరుసటి రోజు టిక్కెట్ల కోసం స్టేడియం వద్దకు వచ్చిన ప్రేక్షకులు టిక్కెట్లు లేవని తెలియడంతో ఆందోళనకు దిగారు. టిక్కెట్ల కోసం ప్రస్తుతం జింఖానా గ్రౌండ్‌తోపాటు, వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మ్యాచ్ టిక్కెట్ విక్రయ కేంద్రాల వద్దకు వందల సంఖ్యలో ప్రేక్షకులు తరలివస్తున్నారు. వీరికి కౌంటర్లు మూసివేసి ఉండడంతో టిక్కెట్ల కోసం బయటి వ్యక్తులను ఆశ్రయిస్తున్నారు. ప్రస్తుతం ఆన్‌లైన్‌తో పాటు, ప్రస్తుతం నగరంలో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద టిక్కెట్ల లేవంటూ బోర్డులు దర్శనమిస్తున్నాయి.

బడాబాబుల చేతుల్లో ఐపిఎల్ టిక్కెట్లు : ఈనెల 23 నుంచి వచ్చే మే 21 వరకు జరిగే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) ట్వంటీ -20 క్రికెట్ మ్యాచ్ టిక్కెట్ల బడానేతలు, ఉన్నతాధికారుల వద్దే అధికంగా దర్శనమిస్తున్నాయి. టిక్కెట్ల డిమాండ్‌ను ముందే గమనించిన హెచ్‌సిఎ, సన్‌రైజర్స్ నిర్వహకులు టిక్కెట్లును అధిక మొత్తంలో హస్తగతం చేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కొందరు హెచ్‌సిఏ అధికారులతోపాటు, పోలీసులు, ఇతర నేతలు సన్‌రైజర్స్ నిర్వహకుల నుంచి వేల సంఖ్యలో టిక్కెట్లు కాంప్లమెంటరీగా తీసుకెళ్లినట్లు చెబుతున్నారు. దీంతో పాటు మున్సిపల్ ఇతర శాఖల అధికారులు కాంప్లమెంటరీగా టికెట్లు ఇవ్వాలంటూ నిర్వహకులపై వత్తిడి తెస్తున్నట్లు సమాచారం. మరోవైపు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు కూడా టిక్కెట్లు కావాలంటూ తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. టిక్కెట్ల కోసం హెచ్‌సిఎ, సన్‌రైజర్స్ నిర్వహకుల ఇళ్ల ముందు పలు పార్టీల నాయకులు, గల్లీ లీడర్లు, కొందరు అధికారులు గంటల తరబడి వేచి ఉంటున్నారు. సామాన్యులకు టిక్కెట్లు అందకుండా చేయడంలో కొందరు ఉన్నతాధికారులకు కూడా భాగస్వాములగానే ఉన్నారనే ఆరోపణలు వస్తున్నాయి.నిర్వహకులకు పరోక్షంగా సహకారం అందిస్తూ అధిక రేట్లకు తినుబండరాలు విక్రయించినా, ఇతర అక్రమాలు చేసినా వారి పట్ల చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

బ్లాక్‌లో మ్యాచ్ టిక్కెట్లు విక్రయిస్తున్న ఒక వ్యక్తి అరెస్ట్ : ఉప్పల్ చౌరస్తాలోని మెట్రో స్టేషన్ వద్ద బ్లాక్‌లో ఐపిఎల్ మ్యాచ్ టిక్కెట్లు విక్రయిస్తున్న ఒక వ్యక్తిని మల్కాజిగిరి ఎస్‌ఒటి పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఉప్పల్ మెట్రో స్టేషన్ వద్ద శనివారం ఉదయం భరద్వాజ్ అనే వ్యక్తి ఐపిఎల్ మ్యాచ్ టిక్కెట్లు విక్రయిస్తుండగా ఎస్‌ఒటి పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. ఆదివారం జరిగే మ్యాచ్ టిక్కెట్లు విక్రయిస్తున్నాడని పోలీసులు తెలిపారు. నిందితుడి భరద్వాజ్‌ను అదుపులోకి తీసుకుని ఉప్పల్ పోలీసులకు అప్పగించారు. ఉప్పల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హైదరాబాద్ వార్త

నగర అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దాం

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
-జిహెచ్‌ఎంసి స్టాండింగ్ కమిటీలో 8 అంశాలకు ఆమోదం

స్టాండింగ్ కమిటీ మీటింగ్ మాట్లాడుతున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ ఇలంబర్తి తదితరులు

హైదరాబాద్, మార్చి 22,ప్రభాతవార్త: ప్రజా ఉపయోగమైన నిర్ణయాలు తీసుకుని నగర అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దామని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ స్టాండింగ్ కమిటీ సభ్యులను కోరారు. శనివారం సాయంత్రం జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశం మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన స్టాండింగ్ కమిటి సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... స్టాండింగ్ కమిటికి అత్యంత ప్రాముఖ్యత ఉందని స్టాండింగ్ కమిటీ పాలసీ నిర్ణయాల కమిటీ అన్నారు మంచి వాతావరణంలో కమిటీ సమావేశాలను నిర్వహించుకుని అన్ని అంశాలను సమగ్రంగా చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని అన్నారు. ఈసందర్భంగా స్టాండింగ్ కమిటీ నిబంధనల గురించి సభ్యులకు వివరించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్‌ఎంసి కి పెద్ద యెత్తున నిధులను మంజూరు చేస్తుందని హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు అందుకు రేవంత్ రెడ్డికి జిహెచ్‌ఎంసి తరపున మేయర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు బొంతు శ్రీదేవి, బానోతు సుజాత, సయ్యద్ మిన్హాజుద్దీన్, సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, మహాలక్ష్మి రమన్ గౌడ్, మహమ్మద్ గౌస్ ఉద్దీన్, సి.ఎన్.రెడ్డి, వి.జగదీశ్వర్ గౌడ్, బురుగడ్డ పుష్ప నగేష్ పాల్గొన్నారు.

స్టాండింగ్ కమిటీలో ఆమోదించిన అంశాలు:

-స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నిక పూర్తి అయినందున ప్రతి గురువారం మధ్యాహ్నం 3 గంటలకు స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించడానికి కమిటీ ఆమోదం తెలిపింది.

-అల్వాల్ గ్రామానికి చెందిన గ్రామకంఠంలోని 0.11 గుంటల భూమిని మేడ్చల్ డివిజన్‌లో కొత్త అగ్నిమాపక కేంద్రం నిర్మాణానికి మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అగ్నిమాపక శాఖ అధికారికి కేటాయించుటకు కార్పొరేషన్ ఎన్.ఓ.సి ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది.

- జనవరి నెల ఆదాయ వ్యయ వివరాలు సమాచారం నిమిత్తం కమిటీకి సమర్పించడం జరిగింది.

-ఈఆర్థిక సంవత్సరానికి వన్ టైమ్ స్కీమ్ కింద 90 బకాయి వడ్డీని మాఫీ చేయడం, స్టాండింగ్ కమిటీ ఆమోదంతో అనుమతి కోరుతూ ప్రభుత్వానికి సిఫారసు చేస్తూ ఆమోదం.

-సిఎస్ఆర్ కింద గుడిమల్కాపూర్ ఫ్లవర్ మార్కెట్‌లో ఉన్న కుమందన్ బౌలి హెరిటేజ్ స్ట్రక్చర్ (చారిత్రక మెట్ల బావి) పరిరక్షణ, అభివృద్ధి కి గాను ఇండియన్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్ యొక్క ఆర్థిక సహకారంతో రూ.1.50 కోట్ల అంచనా వ్యయంతో పునరుద్ధరణ, పరిరక్షణ కోసం మొదటి దశలో 18 నెలల పాటు నిర్మాణ్ ఎన్‌జిఓ ఆర్గనైజేషన్ ఖైరతరాబాద్ జోనల్ కమిషనర్ ఎం.ఓ.యు చేయుటకు కమిటీ ఆమోదం.

- చాంద్రాయణ గుట్ట బండ్లగూడలో గల ప్రోగ్రెస్ స్కూల్ నుండి క్రిస్టల్ టౌన్, డెలివరీ కొరియర్ సర్వీస్ వరకు స్టార్మ్ వాటర్ డ్రెయిన్, విడిసిసి రోడ్ నిర్మాణాలకు రూ. 2.95 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించేందుకు పరిపాలన అనుమతికి కమిటీ ఆమోదం.

- శేరిలింగంపల్లి మండలం, లింగంపల్లి గ్రామంలో నల్లగండ్ల చెరువు వద్ద మురుగు మళ్లింపునకు రూ. 3.35 కోట్ల తో చేపట్టేందుకు టెండర్ పిలువడానికి అడ్మినిస్ట్రేటివ్ మంజూరుకు ఆమోదం.

-శేరిలింగంపల్లి జోన్ కొండాపూర్ గ్రామంలో గల కుడి కుంట ను సి.ఎస్.ఆర్ కింద పునరుద్ధరణకు ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సహకారంతో మెస్సర్స్ సాహీ ఎన్.జి.ఓ తో ఆరు నెలల కాలానికి అడిషనల్ కమిషనర్ లేక్స్ ఎం.ఓ.యు చేయుటకు కమిటీ ఆమోదం.

రూ. 1.71 కోట్ల అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన

పంజగుట్ట, మార్చి22 (ప్రభాతవార్త)ః నగర అభివృద్ధి పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తుందని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. శనివారం బంజారాహిల్స్ డివిజన్ ఎమ్మెల్యే కాలనీలో రూ. 1.71 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు.ఫ్లాట్ నెం. 160/ఎ నుండి ఒమెగా హాస్పిటల్ వరకు రూ. 1.21 కోట్ల వ్యయంతో మురునీటి లైన్ ను పున:నిర్మాణం, రూ. 22 లక్షల వ్యయంతో ఎమ్మెల్యే కాలనీ జీహెచ్‌ఎంసీ పార్కు నుండి ఎమ్మెల్యే కాలనీ రోడ్ 12 వరకు మురునీటి లీకేజీ, ఓవర్ ఫ్లో నివారణకు ప్రధాన సీవరేజ్ పైప్ లైన్ ఏర్పాటుకు, రూ. 28 లక్షల వ్యయంతో ఎమ్మెల్యే కాలనీ ఫ్లాట్ నెం 11 బి నుండి 2బి వరకు మురునీరు నిల్వకుండా సీవరేజ్ స్థానంలో 300 ఎం.ఎం ఆర్.సి.సి ఎన్.పి.ఎస్ సీవర్ లైన్ వేయుటకు మేయర్ శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... జీహెచ్‌ఎంసీ మురునీటి సమస్యల పరిష్కారానికి కీలక చర్య చేపట్టిందన్నారు. మురునీటి నిల్వలు, ఓవర్ ఫ్లో, లీకేజీల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ ప్రజలకు మెరుగైన మురుగునీటి వ్యవస్థ అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ జీ.ఎం హరిశంకర్, మేనేజర్ రాంబాబు, జీహెచ్‌ఎంసీ ఈఈ విజయ్ కుమార్, స్థానిక కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి కృషి

-ఎంపి ఈటల రాజజేందర్

కాలనీ వాసులుతో ఎంపి

అల్వాల్, మార్చి 22 పభాతవార్త: ప్రజారోగ్యం దృష్ట్యా డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. కాలనీ జెఎసి ప్రతినిధులు నిర్వహిస్తున్న ఆందోళనకు ఆయన తన మద్దతును తెలిపారు. యార్డ్ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. సర్కిల్ డిసి శ్రీనివాస్ రెడ్డితో చర్చించిన ఎంపి ప్రజాందోళనను అర్థం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. హిందూ స్మశాన వాటిక కోసం కేటాయించిన స్థలం చెత్తాచెదారానికి కేర్ ఆఫ్ ఎడ్రస్‌గా మారడం శోచనీయనమని తెలిపారు. ప్రజలు నుంచి వస్తున్న డిమాండ్‌ను అర్థం చేసుకుని డంపింగ్ యార్డ్‌కు సంబంధించి ప్రత్యామ్నాయాలను చూడాలని ఆయన అధికారులను కోరారు. అనంతరం ఎంహెచ్ఆర్ కాలనీ, గ్రీన్ ల్యాండ్ ఎన్‌క్లేవ్‌లలో పర్యటించిన ఎంపికి స్థానికులు డ్రైనేజీ, అంతర్గత రోడ్లకు సంబంధించిన సమస్యలను వివరించారు.

దక్షిణ భారత అభివృద్ధికి మోదీ ప్రభుత్వం కృషి

-అన్ని ప్రాంతాలకు బిజెపి సమన్యాయం : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



ముషీరాబాద్ డివిజన్‌లోని స్మశాన వాటికలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

ముషీరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త: దక్షిణ భారతదేశ అభివృద్ధికి మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్, స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్‌లతో కలసి ముషీరాబాద్ డివిజన్ బాపూజీనగర్ స్మశాన వాటిక అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దక్షిణ భారతదేశానికి ఎక్కడా అన్యాయం జరగదని, అన్ని ప్రాంతాలకు బీజేపీ సమ న్యాయం చేస్తోందని అన్నారు. తమ స్వార్థ రాజకీయాల కోసం కొంతమంది కేంద్రంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. డిలిమిటేషన్‌పై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, డిలిమిటేషన్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోకముందే లేని పోని హడావిడి చేస్తున్నారని ధ్వజమెత్తారు. ముషీరాబాద్‌లో సమస్యల పరిష్కారానికి ఈరోజు పనులు ప్రారంభించటం ఆనందంగా ఉందని, ముషీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎక్కడ సమస్య ఉన్నా తమ దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు భరత్‌గౌడ్, బీఆర్ఎస్ యువనాయకులు ముఠా జైసింహ, బీజేపీ నేతలు రవిచారి, నవీన్‌గౌడ్, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిజాం కళాశాల హాస్టల్ విద్యార్థులు వినూత్న నిరసన

హాస్టల్‌లో పరిశుభ్రత కోసం బయట భోజనాలు చేస్తున్న విద్యార్థులు

సైఫాబాద్, మార్చి 22 ప్రభాతవార్త: నిజాం కళాశాల విద్యార్థులు హాస్టల్‌లో పరిశుభ్రత తీవ్రంగా లోపించిందని ఆరోపిస్తూ శనివారం మధ్యాహ్నం హాస్టల్ ఎదుట భోజనం చేస్తూ వినూత్నంగా నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులు మాట్లాడుతూ హాస్టల్‌లో పూర్తిగా పరిశుభ్రత లోపించిందని, కనీసం కుర్చీని భోజనం చేయడానికి అవకాశం లేకుండా పోయిందని, సానిటైజర్ లోపాల వల్ల విద్యార్థులు మెస్‌లో కూర్చోలేకపోతున్నారని, భోజనం తినలేకపోతున్నారని, మెస్ చెత్తకుప్పగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్‌లో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు సరైన సమయంలో వేతనాలు చెల్లించకపోవడం వల్ల, యాజమాన్యం ఇబ్బందులకు గురిచేయడంతో వారు పరిశుభ్రత చేయడానికి నిరాకరిస్తున్నారని విద్యార్థులు చెప్పారు. దీంతో విద్యార్థులు హాస్టల్ భయట కుర్చోని భోజనం చేస్తూ నిరసన తెలుపుతున్నామన్నారు. సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదన్నారు. తక్షణమే హాస్టల్‌లో పరిశు భ్రత కల్పించి, విద్యార్థులు అనారోగ్యాల పాలు కాకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు

ఎయిర్ పిస్టల్‌తో వ్యక్తి హల్‌చల్...

కంటోన్మెంట్, మార్చి 22 ప్రభాతవార్తః మారేడ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎయిర్ పిస్టల్‌తో సంచరిస్తున్న నేరేడుమెట్‌కు చెందిన వినోద్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. నిన్న రాత్రి సమయంలో ఆర్కే పురం వంతెన వద్ద ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో వినోద్ వద్ద తుపాకీ ఉన్నట్లు గుర్తించిన కొంతమంది అతన్ని అడిగారు. ఈ నేపథ్యంలో వికాస్ అనే వ్యక్తితో వినోద్ వాగ్వాదానికి దిగడంతో అతని వద్ద తుపాకీ ఉండడంతో అందరూ భయాందోళనకు గురయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో పాటు ఎయిర్ పిస్టల్ కలిగి ఉన్న వ్యక్తిని పోలీసులకు అప్పగించారు. తన వద్ద ఉన్నది కేవలం ఎయిర్ పిస్టల్ అని పక్షులను వేటాడేందుకు దానిని ఉపయోగిస్తానని వినోద్ చెప్పినట్లు తెలుస్తుంది. ఇదే విషయమై కేసు నమోదు చేసిన మారేడుపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వినోద్ వద్ద ఉన్న ఎయిర్ పిస్టల్ స్వాధీనం చేసుకుని అతన్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

ఆన్‌లైన్ బెట్టింగ్, గేమ్‌ల పై కఠిన చర్యలు తీసుకోవాలి

-మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు
- నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్‌లో ఎసిపి మహేష్ కు ఫిర్యాదు

బెట్టింగ్ యాప్‌లపై ఫిర్యాదు చేస్తున్న మైనంపల్లి హనుమంతరావు

నేరేడ్ మెట్, మార్చి 22,ప్రభాతవార్త : నేటి యువత ఆన్లైన్ బెట్టింగులు, గేమ్ల ద్వారా నగదును పోగొట్టుకొని ప్రాణాలు కోల్పోతున్నారని బెట్టింగ్ నిర్వాహకులపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కుషాయిగూడ ఏసిపి మహేష్ కు వినతి పత్రం అందించారు. శనివారం నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసిన అనంతరం ఆన్లైన్ బెట్టింగులు గేమ్ల వ్యవహారంపై, నిర్వాహకుల నుకఠినంగా శిక్షించాలని కోరుతూ ఏసిపి మహేష్ కు వినతిపత్రాన్ని అందించారు. మల్కాజిగిరి నియోజక వర్గం నేరేడ్ మెట్ డివిజన్ పరిధిలోని నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ లో మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ నేటి యువతరం వివిధ అంతర్జాల మాధ్యమాలతో ఆన్లైన్ బెట్టింగులు గేములు ఆడుతూ డబ్బులు పోగొట్టుకొని తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా డ్రగ్స్ కు ఎడిట్ అయి బంగారు భవిష్యత్తును నిర్వీర్యం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలో గాని దేశంలోగాని డ్రగ్స్ రహిత ప్రాంతంగా తీర్చి దిద్దాలని పేర్కొన్నారు. ఆన్లైన్ గేమ్స్ ఆడి యువత, పిల్లలు డబ్బులు పో గొట్టుకొని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆన్లైన్లో మరియు డ్రగ్స్ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని ఏసిపి మహేష్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది అని అన్నారు.అలాగే ఐపీఎల్ బెట్టింగ్ ఫోన్ యాప్స్ ద్వారా తీవ్ర కొనసాగుతున్నాయని దీని వల్ల ఇబ్బందులు అవుతున్నాయని దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పోలీస్ డిపార్ట్మెంట్ వారిని కోరడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐతోపాటు మల్కాజిగిరి బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ,కాంగ్రెస్ నాయకులు బి కే శ్రీనివాస్, చంద్రశేఖర్,ఎస్ ఆర్ ప్రసాద్, రాందాస్,సంతోష్ ముదిరాజ్, వినోద్ యాదవ్, పిట్టల నాగరాజు, ధర్మేష్ యాదవ్,పంజా శ్రీనివాస్ యాదవ్, సంపత్ గౌడ్, యాది, సిరిగిరి రాజు,యూసీఫ్, ఆశా, బాలరాజు యాదవ్, శ్రీకాంత్ ముదిరాజ్, ఇస్తారి, ప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలు వర్సెస్ కార్పొరేటర్లు

-గ్రేటర్‌లోని పలు డివిజన్లలో ప్రోటోకాల్ రగడ
-తమని పిలకుండానే ప్రారంభోత్సవాలు చేస్తున్నారని ఆరోపణ
-తాజాగా మేయర్ విజయలక్ష్మికి బిజెపి కార్పొరేటర్లు ఫిర్యాదు

మేయర్‌కు ఫిర్యాదు చేస్తున్న శంకర్‌యాదవ్, కొప్పుల నర్సింహారెడ్డి తదితరులు

హైదరాబాద్, మార్చి 22,ప్రభాతవార్త: నగరంలోని డివిజన్లలో స్థానిక ఎమ్మెల్యేలు కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వకుండా ప్రోటాకాల్ పాటించకుండా పెత్తనం చేస్తూ అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని జిహెచ్‌ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మికి పలువురు బిజెపి కార్పొరేటర్లు ఫిర్యాదు చేశారు. ఈమేరకు శనివారం స్టాండింగ్ కమిటీ సమావేశానికి ముందు జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో మేయర్, కమిషనర్‌లతో భేటీ అయ్యి ప్రోటోకాల్ పాటించని ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా పలువురు కార్పొరేటర్లు మాట్లాడుతూ తవడివిజన్లలో కార్పొరేటర్ల ఆధ్వర్యంలో జరిగే ప్రారంభోత్సవాలకు అధికారులు రావడం లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యేలు అధికారులను బెదిరించి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తుండటంతో డివిజన్లలో తమకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఇటీవల ఎల్బీనగర్‌లో జరిగిన ప్రోటోకాల్ అంశాన్ని మేయర్‌తో ప్రస్తావించారు. ఈసందర్భంగా మేయర్ స్పందిస్తూ ఎల్బీనగర్ ఎమ్మెల్యే మహిళా కార్పొరేటర్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. ప్రోటోకాల్ విషయంపై అధికారులకు సూచనలు చేస్తామని..50లక్షలలోపు పనులు కార్పొరేటర్లు ప్రారంభోతనసవాలు చేసేలా తీర్మానం చేస్తామని కార్పొరేటర్లకు హామీ ఇచ్చారు. మేయర్‌ను కలిసిన వారిలో బిజెపి ఫ్లోర్ లీడర్ శంకర్‌యాదవ్, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ కొప్పుల నరసింహ రెడ్డి, మల్కాజ్‌గిరి కార్పొరేటర్ శ్రావణ్, కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్‌యాదవ్, నల్లకుంట కార్పొరేటర్ అమృత తదితరులు పాల్గొన్నారు.

జుబ్లీహిల్స్ పెద్దమ్మతల్లిని దర్శించుకున్న ప్రముఖ కన్నడ నటుడు శివరాజ్‌కుమార్

-సతీమణితో కలిసి ప్రత్యేక పూజలు
- తీర్థప్రసాదాలు అందించిన అర్చకులు

హైదరాబాద్, మార్చి 22 ప్రభాతవార్త ప్రముఖ కన్నడ నటుడు శివరాజ్ కుమార్ హైదరాబాద్‌లోని జుబ్లీహిల్స్‌లో గల పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఆయన తన సతీమణితో కలిసి పెద్దమ్మ తల్లి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.పెద్దమ్మ తల్లి ఆలయానికి శివరాజ్ కుమార్ విచ్చేసిన విషయం తెలుసుకుని, అభిమానులు ఆయనను చూసేందుకు ఆసక్తి కనబరిచారు. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న 'ఆర్సీ 16' చిత్రంలో శివరాజ్ కుమార్ ఓ కీలక పాత్ర పోషించనున్నారు. ఈ సినిమా చిత్రీకరణలో పాల్గొనేందుకు ఆయన హైదరాబాద్ చేరుకున్నారు.

42 శాతం రిజర్వేషన్‌లకు పార్లమెంట్‌లో కేంద్రం చట్టం తీసుకురావాలి

సమావేశంలో మాట్లాడుతున్న తలకొక్కుల రాజు

సైఫాబాద్, మార్చి 22 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం బిసిలకు విద్యా, ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తూ తీసుకువచ్చిన చట్టానికి పార్లమెంట్‌లో అమోదం చేయాలని ఓబిసి లాయర్స్ జాక్ కే ంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. చట్టానికి ఉన్న అవరోధాలను తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ ద్వారా చట్టం తీసుకువచ్చి రాష్ట్రపతి అమోద ముద్ర పొందేలా చూడాలని జాక్ నాయకులు కోరారు. లేని పక్షంలో తమ జాక్ అన్ని ఓబిసి సంఘాలతో కలిసి ఐక్య కార్యాచరణతో ఉద్యమిస్తుందని జాక్ హెచ్చరించింది. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జాక్ ఛైర్మన్ తలకొక్కుల రాజు, పిసిసి లీగల్ సెల్ ఛైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్, ఓబిసి డెమోక్రటిక్ కన్వీనర్ కోలా జనార్ధన్ తదితరులు మాట్లాడుతూ ఈ నెల 31న అన్ని సంఘాలతో ఐక్య కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేసుకుని రౌంట్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తామని చెప్పారు. స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగ రంగాలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శాసన సభలో బిల్లు అమోదించిందనకు, ఇందుకు సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు అభినందనలు తెలిపారు. ఈ చట్టంతో న్యాయపరంగా అన్ని లోయర్ కోర్టుల నుంచి హైకోర్ట్ వరకు ఉన్నటువంటి ఏజిపి, జిపి, అన్ని పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పోస్టుల నియామకాల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే జాక్ ఉద్యమిస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జెఎసి ప్రతినిధులు పొన్నం దేవరాజ్‌గౌడ్, పూస మల్లేశం, టి.రాహుల్, వంశీకృష్ణ, కొండూరి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్‌లో చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, డైరెక్టర్ వెంకట్ రెడ్డి

మెహిదీపట్నం, మార్చి 22, ప్రభాతవార్త : మార్కెట్‌లోని రైతులు, వ్యాపారుల సమస్యలు పరిష్కరించడానికి మార్కెట్ పాలకమండలి నిరంతరం కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ అన్నారు. వేసవికాలం ప్రారంభం కావడంతో శనివారం మార్కెట్ ఆవరణలో చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. మార్కెట్ కు వచ్చే రైతులు, వ్యాపారులు, కొనుగోలుదారులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మార్కెట్లో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో డైరెక్టర్ రావు గారి వెంకటరెడ్డి, మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్ నాయక్ అధికారులు మహేష్, రైతులు, వ్యాపారులు, కొనుగోలుదారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలి

- డిప్యూటీ కమిషనర్ శశిరేఖ

మెహిదీపట్నం, మార్చి 22, ప్రభాతవార్త : ఈ ఆర్థిక సంవత్సరం 31 మార్చి 2025 నాటితో ముగుస్తున్నందున తక్షణమే ఆస్తిపన్ను, ట్రేడ్ లైసెన్స్ పన్నులు చెల్లించాలని జిహెచ్ఎంసి కార్వాన్ 13 సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శశిరేఖ కోరారు. శనివారం సర్కిల్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ...ఈ ఆర్థిక సంవత్సరం 24 కోట్ల 42 లక్షలు టార్గెట్ గా నిర్మించడం జరిగిందని, ఇప్పటివరకు 19 కోట్ల 26 లక్షలు వసూలు చేశామని వివరించారు. ఇంకా 5 కోట్ల 16 లక్షలు రావాల్సి ఉందన్నారు. పేరుకుపోయిన ఇంటి పన్ను వడ్డీ పై 90 శాతం రాయితీ కల్పించామని అదేవిధంగా 2025 2026 ఆర్థిక సంవత్సరానికి గాను ఏప్రిల్ నెలలో ఎర్లీ బర్డ్ ను 5 శాతం రాయితీ కల్పించామని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజా సమస్యలు పరిష్కరించండి : కార్పొరేటర్

ఇఇకి వినతి పత్రం అందిస్తున్న కార్పొరేటర్

అల్వాల్, మాంర్చి 22 పభాతవార్త: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇఇ చిన్నారెడ్డికి అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి వినతి పత్రం అందించారు. గంగపుత్ర కాలనీలో కమ్యూనిటీ హాల్, రెండు చెరువులలో గుర్రపు డెక్క తొలగింపుకు నిధులు కేటాయించాలని కార్పొరేటర్ కోరారు. సమస్యలు పరిష్కారానికి ఇఇ హామీ ఇచ్చారని శాంతి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. డివిజన్ సమగ్రాభివృద్ధికిరాజకీయాలకు అతీతంగా అధికారులు పని చేయాలన్నారు.

మాదాపూర్‌లో నాలా మీద నవజాత శిశువు మృతదేహం

వర్షపు నీటిలో శిశువు మృతదేహం

- కొట్టుకువచ్చినట్లు అనుమానం

సైబరాబాద్ ప్రతినిధి, మార్చి 22 ప్రభాతవార్త : హైటెక్‌సిటీ పరిధిలోని ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న ఓ డ్రైనేజీ నాలా మీద నవజాత శిశువు మృతదేహం కనిపించడం సంచలనంగా మారింది. రోజుల వయస్సు ఉన్న నవజాత మగ శిశువు మృతదేహం లభించడంతో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి కొట్టుకువచ్చిందా, లేక ఎవ్వరైనా కర్కశులు పారవేశారా అనే విషయంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... మాదాపూర్ శిల్పారామం సమీపంలోని ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న మెడికవర్ ఉమెన్స్ అండ్ చైల్డ్ ఆసుపత్రి సమీపంలో గల నాలా మీద ఓ నవజాత మగ శిశువు మృతదేహం పడిఉంది. శనివారం తెల్లవారు జామున 5 గంటల ప్రాంతంలో మెడికల్ హాస్పిటల్‌లో పనిచేసే సెక్యూరిటీ సిబ్బంది నమాజ్ కోసం వెళ్తూ డ్రైనేజీ నాలా మీద ఉన్న శిశువు మృత దేహాన్ని గుర్తించి ఆసుపత్రి డ్యూటీ డాక్టర్‌కు సమాచారం అందిం చాడు. దీంతో సంఘటనా స్థలికి చేరుకున్న డ్యూటీ డాక్టర్ అప్పటికే శిశువు మృతి చెందినట్లు దృవీకరించాడు. రోజుల వయస్సు ఉన్న నవజాత మగ శిశువు మృతదేహంపై పోలీసులకు సమాచారం అందించగా, సంఘటనా స్థలికి చేరుకున్న మాదాపూర్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కాగా శిశువు మృతదేహం రాత్రి కురిసి న వర్షానికి కొట్టుకొని వచ్చి బస్‌స్టాపు ముందు ఉన్న చెత్తతో నిలిచిపోయి ఉంటుందా, లేక ఎవ్వరైనా అక్కడే పడవేసి ఉంటారా అనే కోణంలో విచారిస్తున్నారు. ఈమేరకు మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

జాతీయ అటవీ దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలెంటీర్ల ర్యాలీ

బేగంపేట మార్చి 22,ప్రభాతవార్త

జాతీయ అటవీ దినోత్సవం ,జాతీయ జలదినోత్సవాలను పురస్కరించుకొని బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఐదు యూనిట్లు మరియూ ఏకో క్లబ్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు,ఏకో క్లబ్ విధ్యార్థినులు కళాశాల ప్రాంగణం నుంచి బేగంపేట ఫ్లై ఓవర్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.పద్మావతి మాట్లాడుతూ అడవుల సంరక్షణతో పాటే మానవాళి మనుగడ ముడిపడి ఉందని,దీన్ని దృష్టిలో ఉంచుకొని విధ్యార్థినులు అందరూ మొక్కలు నాటుతూ నీటి సంరక్షణను పరిరక్షించాలని ,ప్రతి నీటి బిందువు ఎంతో అమూల్యమైందని,మానవాళి మనుగడకు ఎంతో అవసరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కరరెడ్డి,హాలో ఐక్యూ ఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ శరణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ జీ.నరసింహులు, డా, ప్రసన్న,సరిత,మధుకర్‌రావు,వెంకటేశ్వర్లు,ఏకో క్లబ్ కన్వీనర్ డాక్టర్ ఉష,డాక్టర్ స్నేహ అధ్యాపక బృందం పాల్గొన్నారు.విధ్యార్థినీ విధ్యార్థులు అటవీ సంరక్షణ గురించి జాతాయ జలదినోత్సవం సందర్భంగా స్లే కార్డులు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాలెంటీర్లకు విద్యార్థినులను కళాశాల అధ్యాపక బృందం అభినందించింది.

ఏకోక్లబ్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలెంటీర్ల ర్యాలీ.

ఒకే దేశం ఒకే ఎన్నికకు మద్దతుగా సదస్సు

చిక్కడపల్లి, మార్చి 22 ప్రభాతవార్త: ప్రకాశం అధ్యయన అభివృధి సంస్థ ట్రస్ట్ నిర్వహణలో శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా దీక్షితులు కళా వేదిక పై వొక దేశం వోకె ఎన్నిక అంశం పై మద్దతు ఇస్తూ సదస్సు నిర్వహించారు ప్రధాన వక్తగా పాల్గొన్న సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది నారపరాజు రామచంద్ర రావు మాట్లాడుతూ దేశం అంతా పార్లమెంట్ కు రాష్ట్రాల లోని శాసన సభలకు ఎక కాలం లో ఎన్నికలు నిర్వహించటం వల్ల ప్రభుత్వ నిధుల పొదుపు చేయవచ్చు అన్నారు వివిధ ప్రాంతాలలో తరచూ ఎన్నికల కు వెళ్ళటం ద్వారా ఎన్నికల వ్యయం భారం గా మారుతోందని చెప్పారు అవినీతి అక్రమాలకు అడ్డుకట్టు వేసే అవకాశం వుందని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సుస్థిరత తో పాలన చేసే వీలు కలుగుతుంది అని అభిప్రాయ పడ్డారు సంస్థ చైర్మన్ డాక్టర్ పి మోహన్ రావు మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం గ్రామభుదయం గ్రామ స్వరాజ్యం కోసం విశేష కృషి చేసారు అని వివరించారు ఎక కాలం లో దేశం అంతా ఎన్నికలు నిర్వహించటం వల్ల గాంధీజీ ప్రకాశం ఆకాంక్షించిన గ్రామ స్వరాజ్యం కార్య రూపం దాల్చేందుకు అవకాశం కలుగుతుంది అని చెప్పారు ప్రకాశం అధ్యయన కేంద్రం పార్టీ లకు మరే ప్రలోభాలు లేకుండా దేశ అభ్యున్నతి కోసం తన వంతు కృషి చేస్తోంది అని చెప్పారు.ఎట్టి పక్ష పాత వైఖరి లేకుండా దేశం లో అన్ని ఎన్నికలు ఒకే సమయం లో నిర్వహించటం వల్ల కలిగే ప్రయోజనాలు సమాజానికి తెలుపెందుకె ఈ సదస్సు అని చెప్పారు వేదిక పై కార్యదర్శి నిరంజన్ దేశాయి నివేదిక సమర్పించగా సభ్యులుసూర్య ప్రకాష్ రామమోహన్ రెడ్డి,రాజ శేఖర్ గుండల్ రెడ్డి చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ ఎమ్మెల్సీ రామ్‌చందర్‌రావు తదితరులు

విఖ్యాత నాట్యగురు పద్మశ్రీ నటరాజ రామకృష్ణకు నృత్యనీరాజనం

నాంపల్లి, మార్చి 22 ప్రభాతవార్త : ప్రఖ్యాత ఆంధ్ర, లాస్య, పేరిణి నృత్యాల సృష్టికర్త, విఖ్యాత నాట్యగురువు పద్మశ్రీ నటరాజ రామకృష్ణ 102వ జయంతిని పురస్కరించుకొని ప్రముఖ సాంస్కృతిక సంస్థ స్వరనర్తన దశమ వార్షికోత్సవ వేడుకల్లో సంస్థ వ్యవస్థాపకురాలు దెందులూరి పద్మమోహన్, కర్నాటి నవత నిర్వహణలో గురు నటరాజ రామకృష్ణకు నృత్యనీరాజనం అర్పించారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో శనివారం జరిగిన ఈ నృత్యనీరాజనంలో కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార స్వీకర్త, ప్రఖ్యాత నాట్యగురు కళాకృష్ణ నేతృత్వంలో 1965-86 సంవత్సరాల మధ్య నటరాజ రామకృష్ణ వద్ద ఆంధ్రనాట్యం, పేరిణి నృత్యాలను అభ్యసించిన 12మంది శిష్యులు ఆంధ్రనాట్యం, పేరిణి నృత్యరీతుల్లో వివిధ అంశాలను ప్రదర్శించి తమ గురువుకు నృత్యనీరాజనం కావించారు. ఈ కార్యక్రమానికి అతిథులు విచ్చేసిన నళినిమోహన్ ఐఎఫ్ఎస్., కూచిపూడి నాట్యగురు డా. భాగవతుల సేతురామ్, కథక్ నాట్యగురు అంజిబాబు, కళాకృష్ణలు నటరాజ రామకృష్ణతో తమకున్న అనుబంధాన్ని పంచుకొని ఆంధ్ర, పేరిణి నృత్యాల అభ్యున్నతికి ఆయన చేసిన కళాసేవలను కొనియాడారు. చివరిగా సంస్థ వ్యవస్థాపకురాలు పద్మామోహన్ వంశీరామరాజు, సునీల, సంధ్య, పవన్, కల్పన, సంతోష్, నికిత తదితరుల చేతులమీదుగా నాట్యగురువులు,కళాకారులు, వాద్యబృందాన్ని ఘనంగా సత్కరించారు.

సన్మానగ్రహీతలైన నృత్యగురువులు, కళాకారులతో పద్మామోహన్, వంశీరామరాజు తదితర సంస్థ సభ్యులు

రేవంత్‌సర్కార్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

-యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్ యాదవ్

చిక్కడపల్లి, మార్చి 22 ప్రభాతవార్త: రాష్ట్రంలో అధికారంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త, నాయకుడిపై ఉందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అరవిత్‌కుమార్ యాదవ్ అన్నారు. శనివారం ఆర్టీసి క్రాస్‌రోడ్స్ లక్ష్మీగణపతి దేవాలయం చైర్మన్ మారిశెట్టి నర్సింగరావు ఆధ్వర్యంలో అరవింద్‌కుమార్‌యాదవ్‌కు ఘనంగా సత్కరించే కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో జిలల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుండు జగదీశ్‌బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శీలం సత్యనారాయణ, గుర్రం శంకర్, అభిషేక్ కెన్నడీ, హఫీజ్, సాయిరామ్, పాశం అనీల్, విడి.కృష్ణ, దినేష్, కిట్టు, బాబురావు, భాస్కర్ అస్లామ్, మేడి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

రాంనగర్ సీతారామాంజనేయ దేవాలయం పునర్నిర్మాణ కమిటీ ప్రమాణస్వీకారం



రాంనగర్ సీతారామాంజనేయ దేవాలయం పునర్నిర్మాణ కమిటీ ప్రమాణస్వీకారం చేసిన దృశ్యం

చిక్కడపల్లి, మార్చి 22 ప్రభాతవార్త: రాంనగర్ సీతారామాంజనేయ దేవాలయం పునర్నిర్మాణ కమిటీ ప్రమాణస్వీకారం కార్యక్రమం శనివారం ఆలయం ప్రాంగణంలో జరిగింది. ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు ఎం. అనిల్ కుమార్ యాదవ్ హాజరై ప్రసంగించారు. చైర్మన్ గా వి.ఆనంద్ ముదిరాజ్, ట్రస్ట్ సభ్యులుగా గోవర్ధన్ రెడ్డి, రాంచందర్, జి. మీనా, యాదగిరి, ప్రశాంత్ ప్రమాణస్వీకారం చేసినవారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయం ఈఓ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆనంద్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆలయం అభివృధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. భక్తులు, ఇతర ప్రముఖులు ఆలయం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. తన నియామకానికి కృషిచేసిన మాజీ ఎంపి ఎం.అంజన్‌కుమార్ యాదవ్,రాజ్యసభ సభ్యుడు అనీల్‌కుమార్ యాదవ్, ఎం. అరవింద్‌కుమార్ యాదవ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

డిఎన్ఎం కాలనీ ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

సంజీవరెడ్డి నగర్,మార్చి 22 ప్రభాతవార్త: సనత్ నగర్‌లోని డిఎన్ఎం కాలనీలో శనివారం సాయంత్రి నిర్వహించిన ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు ఎంతో పవిత్రంగా, గొప్పగా రంజాన్ పండుగను జరుపుకుంటారన్నారు. రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఐక్యతను చాటుతాయన్నారు. ఈ ఇఫ్తార్ విందులో రహీం, ఖలీల్, జమీర్, నోమాన్, అబ్రార్,ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.

వివిధాంశాలతో నృత్యసంద్రమైన అభినయ నాట్యప్రవాహ

నాట్యప్రవాహ నృత్యప్రదర్శనల్లో ఒక దృశ్యం

రవీంద్రభారతి, మార్చి 22 ప్రభాతవార్త : ప్రఖ్యాత నాట్యకళాసంస్థ అభినయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి రవీంద్రభారతి ప్రధానమందిరంలో నాట్యప్రవాహ శీర్షికన అభినేత్రి గురు ప్రమోద్ కుమార్‌రెడ్డి, భారత రంగస్థలి అకాడమీ గురు కోకా విజయలక్ష్మి, నృత్యాలయం గురు ఎన్.లక్ష్మి, కందుల కూచిపూడి నాట్యనిలయం గురు జి.రవిలకు చెందిన 80 మంది శిష్యులు వివిధ అంశాల అద్భుత నృత్యప్రదర్శనలతో నృత్యసంద్రమై విచ్చేసిన అశేష కళాప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. కళాకారుల నాట్యప్రవాహ ముందుగా స్వరజతిలో గణపతి కౌత్వంతో ప్రారంభమై బ్రహ్మాంజలి, గోవింద గోవింద, ఆనందతాండవం, మూషికవాహన; శివాష్టకం, అదివో అల్లదివో శ్రీహరివాసము, ముద్దుగారే యశోద; నమఃశివాయతే, తక్కువేమి మనకు, రామాయణశబ్ధం, జనుత శబ్ధం, కృష్ణంకలియసఖీ తదితర మరెన్నో అంశాలను నృత్యకళాకారులు లయ శృతిబద్ధంగా, అద్భుత హావభావ ప్రదర్శనలతో అలరించి మైమరపించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గౌరవ అతిథులు డా. మామిడి హరికృష్ణ, వినోద్‌కుమార్, డా. నిర్మల, డా. ప్రమోద్‌కుమార్, డా. కోకా విజయలక్ష్మి తదితరులు నాట్యప్రవాహలో పాల్గొన్న కళాకరులను ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలిపారు.

శ్రీరామ ఉత్సవాలపై చర్చ

సమావేశంలో మాట్లాడుతున్న ప్రదాన కార్యదర్శి గోవింద్‌రాఠి

గోషామహల్,మార్చి 22ప్రభాతవార్త: భాగ్యనగర్ శ్రీరామ నవమి ఉత్సవ కమిటి సమావేశంలో ఏప్రిల్ 6 తేదిన నిర్వహించే శ్రీరామ నవమి ఉత్సవాలపై ప్రత్యేక చర్చ చేసినట్లు సమితి అధ్యక్షులు డాక్టర్ భగవంత్‌రావు, ప్రధాన కార్యదర్శి గోవింద్‌రాఠిలు తెలిపారు.సుల్తాన్‌బజార్‌లోని హస్మత్‌గంజ్‌లో జరిగిన సమావేశంలో ప్రతి యేటా మాదిరిగానే ఈయేడు కూడా శ్రీరామ నవమి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకుగాను ప్రత్యేకకార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు.ఏప్రిల్ 6వ తేదిన జరిగే శ్రీరామ నవమికి ముఖ్యఅతిథులను ఆహ్వానించాలని కమిటి తీర్మానం చేసినట్లు చెప్పారు.మరింత రామ భక్తులు నగరానికి అనుసంధానం కావాలన్నారు.మాజీ కార్పొరేటర్ మెట్టువైకుంఠం,బిజెపి నాయకులు మహేందర్‌వ్యాస్ తమ అభిప్రాయాలను తెలుపుతూ,కార్యకర్తలు ముందుకు రావాలని కోరారు.ముఖ్యఅథితులను ఆహ్వానించే భాద్యతను రామరాజుకు అప్పగించినట్లు చెప్పారు.శ్రీరామ శోభ యాత్రను విజయవంతం చేసేందుకుగాను రామభక్తుల తోపాటు,హిందువులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో వై.బాబుగురు,కరోడిమల్ తదితరులు పాల్గొన్నారు.

స్థానికత పునరుద్ధరణకు" ఏప్రిల్ 24 ఛలో హైదరాబాద్

-317 జీవో బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయ జెఎసి

హైదరాబాద్, మార్చి 22,ప్రభాతవార్త:

రాష్ట్రంలోని 317 జిఒ బాధిత ఉద్యోగులకు స్థానికత పునరుద్ధరణకు తక్షణ చర్యలు చేపట్టాలని జిఒ 317 బాధిత ఉద్యోగులు, ఉపాధ్యాయుల జెఎసి ప్రతినిదులు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. డాక్టర్ అంబేడ్కర్ జయంతి ఏప్రిల్ 14లోపు తమ స్థానికత అంశంపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోకపోతే, ఏప్రిల్ 24న చలో హైదరాబాద్ కార్యక్రమం చేపడుతామని దీనికి 30 ప్రభుత్వ విభాగాల్లోని 10వేల మంది బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొంటారని తెలిపారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో జెఎసి చైర్మన్ టి.విజయ్ కుమార్, సెక్రటరీ జనరల్ నాగేశ్వర్ రావు, కన్వీనర్ పి.మధుసూదన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగుల సర్దుబాటు పేరిట హడావూడిగా జి. ఒ.317 తెచ్చి తమ జీవితాలను చీకటిమయం చేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకొచ్చిన 48 గంటల్లోనే జిఒ 317 బాధిత ఉద్యోగులకు న్యాయం చేస్తానని అప్పటి పిసిసి అధ్యక్షుడు, ప్రస్తుతం సిఎం రేవంత్ రెడ్డి హామీనిచ్చారని గుర్తుచేశారు. కేంద్రానికి లేఖ రాసి కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి సహకారంతో 317 జిఒ బాధిత ఉద్యోగులకు రెండు, మూడు నెలల్లోనే న్యాయం చేస్తామని 2024 డిసెంబర్ 19న శాసనమండలిలో మంత్రి శ్రీధర్ బాబు హామీనిచ్చినా ఇప్పటి వరకు ఎలాంటి ముందడుగు పడలేదన్నారు. తమ బాధలు విన్నవించడానికి సిఎం రేవంత్ రెడ్డి అపాయింట్ మెంట్ ఇవ్వాలని, తమకు స్థానికత కల్పించి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో జెఎసి సెక్రటరీ పి. సందీప్, కోశాధికారి ఎం. వినోద, చాముండేశ్వరి, ఆనంద్ కుమార్, కె.మల్లేశ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న విజయ్‌కుమార్, నాగేశ్వర్‌రావు, మధుసూధన్‌రెడ్డి తదితరులు

కరాటే ఉచిత శిక్షణ పోస్టర్‌ను ఆవిష్కరించిన డిసిపి బాలస్వామి

హైదరాబాద్, మార్చి 22 ప్రభాతవార్త

నిరుద్యోగ యువతకు ఉచితంగా కరాటే టీచర్ ట్రైనింగ్ కోర్సును అందించేందుకు జివిఆర్ కరాటే అకాడమీ చేపట్టిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఈస్ట్ జోన్ డీజీపీ బి.బాలస్వామి ఆవిష్కరించారు. శనివారం అంబర్‌పేట లోని డిసిపి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అదనపు డిప్యూటీ పోలీస్ కమిషనర్ జె. నర్సయ్య, జీవిఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసిపి బాలస్వామి మాట్లాడుతూ, కరాటే కేవలం ఓ మార్షల్ ఆర్ట్ మాత్రమే కాకుండా, యువతలో క్రమశిక్షణ, ధైర్యసాహసం, నైతిక విలువలు పెంపొందించే సాధనమని పేర్కొన్నారు. మహిళల రక్షణ, యువత అభివృద్ధి, స్వీయరక్షణ నైపుణ్యాలను నేర్చుకోవడానికి కరాటే ముఖ్యమైన సాధనమని ఆయన చెప్పారు, జివిఆర్. కరాటే అకాడమీ ఉచితంగా ఈ శిక్షణ అందిస్తుండటం అభినందనీయమని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన సూచించారు. అడిషనల్ డి.సి.పి జె. నర్సయ్య మాట్లాడుతూ నిరుద్యోగ యువత కరాటేలో శిక్షణ పొందడం వల్ల ఉపాధి అవకాశాలు మెరుగతాయాన్ని ఆయన చెప్పారు. యువత మంచి మార్గంలో ప్రయాణించడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఇంటర్మీడియట్,డిగ్రీ పాస్/ఫెయిల్ విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొనే ఆసక్తిగలవారు,క్రీడా నేపథ్యం ఉన్న యువతీ, యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ ఎస్. సోమేశ్వరరావు, రాష్ట్ర జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బి. లక్ష్మయ్య ,రాష్ట్ర డిగ్రీ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎ. బాలరాజు జివిఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్ గోపాల్ రెడ్డి అకాడమీ సీనియర్ బ్లాక్ బెల్ట్ సుభాష్ మరియు అమృత రెడ్డి పాల్గొన్నారు.

కరాటే ఉచిత శిక్షణ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఈస్ట్ జోన్ డిసిపి బాలస్వామి, చిత్రంలో అదనపు డిసిపి జె.నర్సయ్య,జీ.వి.ఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్ గోపాల్‌రెడ్డి తదితరులు

రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే

-ఎంపి ఆర్.కృష్ణయ్య, రాజారాం యాదవ్

హైదరాబాద్, మార్చి 22,ప్రభాతవార్త:

కులగణన లెక్కల ఆధారంగా తక్షణమే స్థానిక సంస్థలతోపాటు విద్యా, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ సోమాజ

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు : జంపనప్రతాప్

బోయిన్‌పల్లి ఇఫ్తార్ విందులో పాల్గొన్న జంపనప్రతాప్, బొల్లు కిషన్ తదితరులు

కంటోన్మెంట్,మార్చి 22 ప్రభాతవార్త: మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు అని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తెలిపారు. రంజాన్ ఉపవాస దీక్షను పురస్కరించుకొని 1వ వార్డు కడక్‌పురాలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని ప్రతే్యక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ వేడుకలను పురస్కరించుకొని నెల రోజుల పాటు కఠిన ఉపవాసాలు పాటిస్తారన్నారు. రంజాన్ మాససం, హిందూ,ముస్లిం ససమైక్యతకు నిదర్శనమని, మత సామరస్యానికి ప్రతీకా రంజాన్ అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్,బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ లక్ష్మి నారాయణ రెడ్డి, ఎస్ఐ నాగేందర్ బాబు, శివశంకర్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, నాయకులు ఇబ్రహీం, జమీల్, హైదర్, అరుణ్ యాదవ్,ససదానంద్ పాల్గొన్నారు.

భారీ వర్షానికి ఇండ్లను పరిశీలించిన తహసీల్ధార్ బీమయ్య గౌడ్

అడ్డగుట్టలో బారీ వర్షానికి కూలిన ఇండ్లను పరిశీలిస్తున్న తహశీల్ధార్ బీమయ్య గౌడ్, లింగాని శ్రీనివాస్ తదితరులు

అడ్డగుట్ట,మార్చి 22 ప్రభాతవార్త: అడ్డగుట్టలో శుక్రవారం అర్ధరాత్రి కురిసిన బారీ వర్షానికి అడ్డగుట్టలో కొన్ని ఇండ్లు ధ్వంశమైయ్యావి. అడ్డగుట్టలో నివాసం ఉంటున్న సామ్యూల్ పోచమ్మ దంపతులు నివాసం ఉంటున్న ఇంటిలో బారీ వర్షానికి ఎస్లాబ్ పై కప్పు కూలి కింద పడడంతో వారికి,వారి పిల్లలకు గాయాలైయ్యాయి. దీంతో వారిని చికిత్సనిమిత్తం గాంధీ అసుపత్రిలో చేర్పించారు. విషయం తెలుసుకున్న అడ్డగుట్ట కార్పోరేటర్ లింగాని శ్రీనివాస్, మారేడ్‌పల్లి తహశీల్ధార్ బీమయ్య గౌడ్‌లు పరిశీలించారు. నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం తరుపున సహాయ సహకాలు అందించాలని బిఆర్ఎస్ నేత లింగాని శ్రీనివాస్ రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సత్తయ్య గౌడ్, దేవయ్య, మల్లేశ్, రాజు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత ధ్యాన పిరమిడ్ కోసం స్థలాన్ని కేటాయించండి
- మెడిటేషన్ మాస్టర్ కుంచపు రమా

హనుమంత్ రెడ్డికి వినతిపత్రం అందజేసునతన్న రమా

నిజాంపేట్, మార్చి 22, ప్రభాతవార్త

శాశ్వత ధ్యానం పిరమిడ్ కోసం స్థలాన్ని కేటాయించాలని మెడిటేషన్ మాస్టర్ కుంచపు రమా కోరారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కోలన్ హనుమంత్ రెడ్డిని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ స్టేట్ మహిళా ప్రెసిడెంట్ మెడిటేషన్ మాస్టర్ కుంచపు రమా కలిశారు. ఈ సందర్భంగా ఆమె కలెక్టర్‌కి అర్జీ పెట్టిన లెటర్‌ను హన్మంత్‌రెడ్డికి చూపించి, ధ్యానం చేయడం కోసం శాశ్వతమైన స్థలం కావాలని, కలెక్టర్‌తో మాట్లాడి శాశ్వత ధ్యానం పిరమిడ్ కట్టడం కోసం స్థలాన్ని ఇప్పించగలరని కోరారు. సానుకూలంగా స్పందించిన హనుమంత్ రెడ్డి అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే పిరమిడ్ కొరకు సంబంధించిన స్థలాన్ని తప్పకుండా ఇప్పిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 13వ డివిజన్ ప్రెసిడెంట్ లింగాల గంగాధర్, బీసీ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ పుల్లయ్య, మెడిటేషన్ మాస్టర్ రామారావు, కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు రజిత రెడ్డి, మేఘన, కనకదుర్గ పాల్గొన్నారు.

కొలన్ శ్రీనివాస్ రెడ్డికి శ్రీరామనవమి ఉత్సవాలకు ఆహ్వానం

శ్రీనివాస్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న సభ్యులు

నిజాంపేట్, మార్చి 22, ప్రభాతవార్త

కౌసల్య కాలనీ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు నిజాంపేట్ కెఎస్ఆర్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎం సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డిలను కలిసారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 6వ తారీకు కౌసల్య కాలనీలో జరగనున్న శ్రీరామనవమి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా ఆహ్వానించడం జరిగింది. అనంతరం కౌసల్య కాలనీ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డిలను ఘనంగా శాలువాతో సత్కరించి, ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్, వెంకట్ రెడ్డి, రంజిత్, నవీన్, చైతన్య, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహ్మద్‌గూడ నాలాను పరిశీలించిన కార్పొరేటర్

నాలాను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సామలహేమ

సికింద్రాబాద్, మార్చి 22 ప్రభాతవార్తః

మహ్మద్‌గూడలోని నాలాను కార్పొరేటర్ డాక్టర్ సామలహేమ శనివారం అధికారులతో కలిసి పరిశీలించారు. శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి నాలా పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఇబ్బంది కలిగిందా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రజలకు ఆమె నాలాలలో ఎలాంటి చెత్త వేయొద్దని విజ్ఞప్తి చేశారు చెత్త వేయడం ద్వారా నాలాలలో కురుకపోయి వర్షాలు కురుస్తున్నప్పుడు మురుగు నీరు వెళ్ళక పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇండ్లకు రివర్స్ వస్తున్నాయని, ప్రజలే ఇబ్బంది పడతారని అన్నారు. చెత్త రోడ్డుపైన, నాలాలలో కాకుండా ఇంటికి వచ్చే చెత్త సేకరించే వారికి ఇవ్వాలని కోరారు. బయట చెత్త వేసే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి, ఏఈ కౌశిక్, బిఆర్ఎస్ నాయకులు జాకీర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు

అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం : సిపిఐ

జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ ముందు సిపిఐ నాయకులు

జగద్గిరిగుట్ట, మార్చి 22, ప్రభాతవార్త

అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని సిపిఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్ పేర్కొన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తలపెట్టినటువంటి ఇంద్ర పార్క్ ధర్నాను జయప్రదం చేయడానికి ఏటియుసి నాయకత్వం వెళుతున్నారని ముందస్తు సమాచారంతో శనివారం ఉదయాన్నే జగద్గిరిగుట్ట పోలీసులు ఏఐటీయూసీ నాయకులను అరెస్ట్ చేయడం జరిగింది. అరెస్టయిన నాయకులను సిపిఐ నాయకత్వం పరామర్శించి ఈ అరెస్టులను ఖండించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు ఇచ్చినటువంటి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలపై ఇచ్చిన జీవోను అమలు చేయాలని నేడు ఇంద్ర పార్క్ వద్ద అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. కార్మికులకు కనీస వేతనాలను ఇవ్వకుండా హైకోర్టు ఇచ్చిన తీర్పులను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలేదన్నారు. ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నా నాయకత్వాన్ని అరెస్టు చేయడం ప్రజా పాలన కాదని అన్నారు. గత ప్రభుత్వం అనుసరించిన విధానాలనే ఈ ప్రభుత్వం అనుసరించడం తగదన్నారు. వెంటనే ప్రజల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని, జిల్లా వ్యాప్తంగా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు హరినాథ్ రావు, కోశాధికారి సాయిలు, సిపిఐ కార్యదర్శి సహదేవరెడ్డి ఉన్నారు. వారికి సంఘీభావంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు స్వామి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి నరసింహ రెడ్డి, యువజన సంఘం కార్యదర్శి వెంకటేష్, డి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు రాములు, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, కార్యదర్శి భాస్కరాచారి, సిపిఐ మండల కోశాధికారి సదానంద్, స్థానిక నాయకులు ప్రభాకర్, జంబు, సాగర్, గిరి, సామిల్, ముసలయ్య పాల్గొన్నారు.

ఉచిత నిర్భంద విద్య హక్కును అమలు చేయాలి : సిఆర్‌పిఎఫ్

అడ్డగుట్టలో ర్యాలీ నిర్వహిస్తున్న సిఆర్‌పిఎఫ్ ప్రతినిధులు

అడ్డగుట్ట,మార్చి 22 ప్రభాతవార్త:

ఉచిత నిర్భంద విద్యహక్కు చట్టమును అమలు చేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంతో పాటు మౌళిక సదుపాయాలు మెరుగుపర్చాలని సిఆర్‌పిఎఫ్ జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మి నారాయణ, ఎంపి. పౌండేషన్ కో-ఆర్డినేటర్‌లు ఏవి.ఎం.స్వామిలు తెలిపారు. శనివారం అడ్డగుట్టలోని ఆజాద్ చంద్రశేఖర్ నగర్‌లో బాలలహక్కుల పరిరక్షణ వేధిక సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉచిత నిర్భంద చట్ట హక్కును అమలు చేయాలని ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖ మంత్రిని నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నవీన్, ప్రతినిధులు కాంపల్లి శ్రీనివాస్, గోపి, కొమురయ్య, లక్ష్మి, బాలమణి, శీలా, పద్మ, సువర్ణ, భాగ్య, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

యువత మాదకద్రవ్యాలకు బానిస కావద్దు: సిఐ శంకర్

కంటోన్మెంట్,మార్చి 22 ప్రభాతవార్త: మురికివాడల్లో నివాసం ఉంటున్న తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించేందుకు తల్లిదండ్రుల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తుకారాంగేట్ ఎం.శంకర్ నాయక్ తెలిపారు. శుక్రవారం రాత్రి రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని పలు సూచనలు ఇచ్చారు. యువకులు, ప్రణాంతకమైన డ్రగ్ , మాదకద్రవ్యాలను తీసుకోకూడదన్నారు. ఎవరైనా విక్రయిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఆన్‌లైన్ గేమ్స్‌కు యువత బానిస కాకూడదన్నారు. అత్యవసర సమయాల్లో 100 కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు చిన్న వీరయ్య, రౌతు రాజయ్య, పూజారి జగన్నాధం, పంగ రాజయ్య, బత్తుల నారాయణ, మేకల చందర్, ప్రభాకర్, ఎస్.రాము, దమ్మయ్య, కోటేశ్వర్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న కొలన్ హన్మంత్ రెడ్డి

నిజాంపేట్, మార్చి 22, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన బాచుపల్లి, కొంపల్లి మున్సిపాలిటీ, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, 132, 131, 128, 127 డివిజన్‌లకు చెందిన వెంకటేష్ గౌడ్, ఆవుల సత్తి రెడ్డి, అనిరుడ్ లాల్, ఆవుల శోభ, శారదా, గోపాల రావు, ఊరడి రాములు, అన్నపూర్ణ, కులకర్ణి ప్రవీణకు రూ. 60,000 రుషి రాజ్‌కు రూ. 39,000 రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా మంజూరి చేయించిన మంజూరి పత్రాలను శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ వీరేందర్ రెడ్డి, బేకు శ్రీనివాస్, కందాడి సుదర్శన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, ప్రసన్న కుమార్, జెస్సి పాల్, రాజి రెడ్డి, టేకుల ప్రవీణ్ రెడ్డి, వెంకటేష్, గోపాల్ రావు, కాయుమ్ పషా, తిరుపతి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

శాలివాహన జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలి

శాలివాహన చక్రవర్తికి నివాళులర్పిస్తున్న శాలివాహన ఉద్యోగుల సంక్షేమ సంఘం నేతలు

ముషీరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త: బహుజన వీరుడు శాలివాహన చక్రవర్తి జయంతి వర్ధంతి వేడుకలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని శాలివాహన ఉద్యోగుల సంక్షేమ సంఘం నగర అధ్యక్షులు వై.గౌరీపతిరావు విజ్ఞప్తి చేశారు. శనివారం శాలివాహన చక్రవర్తి జయంతిని పురస్కరించుకుని ట్యాంక్‌బండ్‌పై నున్న ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై గౌరీపతిరావు మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న కుమ్మరి సామాజిక వర్గాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు సుదర్శన్, ఆర్.మోహన్‌రావు, నాయకులు పి.రామ్మోహన్‌రావు, ప్రవీణ్ పాల్గొన్నారు.

సీతారాములవారికి వస్త్రాలను సమర్పించడం సంతోషంగా భావిస్తున్నా
-ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

దారాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

కంటోన్మెంట్, మార్చి 22 ప్రభాతవార్తః

శ్రీ సీతారాములవారి కళ్యాణం సందర్భంగా ప్రతి సంవత్సరం వస్త్రాలను సమర్పించడం ఎంతో సంతోషాదాయకమని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను అఖిల భారత చేనేత కళా వైభవం సభ్యులు కలిశారు. వస్త్రాల తయారీ కోసం ఉపయోగించే ధారాలను శ్రీనివాస్ యాదవ్‌కు అందజేశారు. ఈ ధారాలకు సికింద్రాబాద్‌లోని గణేష్ టెంపుల్ లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భద్రాచలం తీసుకెళ్లనున్నట్లు వివరించారు. భద్రాచలం ఆలయ ఆవరణలో ఎంతో నిష్ఠతో ఈ నెల 25వ తేదీ నుండి రాముడు, సీత, లక్ష్మణుడు, ఆంజనేయులకు వస్త్రాలను మగ్గం పై నేయడం జరుగుతుందని వివరించారు. మగ్గంపై నేసిన పోచంపల్లి వస్త్రాలను ఏప్రిల్ 6వ తేదీన భద్రాచలంలో నిర్వహించే కళ్యాణంలో శ్రీ సీతారాములకు అలంకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జయరాజ్, సభ్యులు రాపోలు గణేష్, సురేందర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లలో సమస్యలు పరిష్కరించాలి

కమీషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న కార్పోరేటర్

ముషీరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:

గత కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసి, డివిజన్‌లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని నల్లకుంట కార్పోరేటర్ అమృత విజ్ఞప్తి చేశారు. శనివారం వివిధ డివిజన్‌ల కార్పోరేటర్‌లతో జీహెచ్ఎంసీ కమీసనర్‌ను కలిసి ఆమె వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు వర్క్స్ పెండింగ్ ఉండటం, స్ట్రీట్‌లైట్లు సరిగా వెలగకపోవంట వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. త్వరితగతిన సమస్యలు పరిష్కరించి, ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరారు.

ఫ్యాషన్ లైఫ్ యువతకు హాబీగా మారింది

కంటోన్మెంట్, మార్చి 22 ప్రభాతవార్తః

ఫ్యాషన్ లైఫ్ యువతకు హాబీగా మారిందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం బోయిన్‌పల్లిలోని గాయత్రి గార్డెన్ లో ఏర్పాటు చేసిన క్లాసీ క్లోసెట్ ఫ్యాషన్ ఎగ్జిబిషన్‌ను తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్‌లో వెరైటీ డ్రెస్సులు, జ్యూవెల్లరీ, హోం మేడ్ వంటకాలు, ఆర్గానిక్ కూరగాయలు, పండ్లతో కూడిన సుమారు 66 స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. స్టాల్స్ అన్నింటిని తలసాని శ్రీనివాస్ యాదవ్ తిరిగి పరిశీలించారు. స్టాల్స్ నిర్వాహకులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసిన నిహారిక, వినీషాలను తలసాని శ్రీనివాస్ యాదవ్ అభినందించారు. ఇలాంటి ఎగ్జిబిషన్‌ల ఏర్పాటుతో యువ వ్యాపారులను ప్రోత్సహించేందుకు మేలు చేస్తుందని చెప్పారు. ఈ ఎగ్జిబిషన్‌ను ఒక్కరోజు కాకుండా కనీసం మూడు రోజులు నిర్వహిస్తే ఉపయోగకరంగా ఉంటుందని నిర్వాహకులకు సూచించారు.

కలుషిత నీటిని అరికట్టాలి : కార్పొరేటర్

పాదయాత్రలో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్

గన్‌ఫౌండ్రి,మార్చి 22ప్రభాతవార్త: జాంబాగ్ డివిజన్‌లోని పలు బస్తీలో మంచినీటి సరఫరాలో కలుషీత నీరు సరఫరా అవుతుందని స్థానిక ప్రజలు జలమండలి అధికారులకు,స్థానిక కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్‌కు ఫిర్యాదు చేశారు.శుక్రవారం ఆయన జలమండలి జిఎం షరీఫ్,డిజిఎం దిలీప్,మేనేజర్ కులశేఖర్‌లతో కలిసి పూసలబస్తీ,సిక్‌గల్లీ,మెడికల్‌గల్లీ,రామ్‌బక్త్ వీధి తదితర బస్తీల్లో పాదయాత్ర చేసి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా మంచినీటి సరఫరాలో కలుషీత నీరు వస్తుందని స్థానిక ప్రజలు అధికారులకు,కార్పొరేటర్ దృష్టికితీసుకువెళ్లారు.వీలైనంత తొందరలో కలుషీత నీటి సమస్యలను పరిష్కరించేందుకుగాను కృషి చేస్తామని ప్రజలకు హామి ఇచ్చారు.

ప్రశాంత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలి

రహ్మత్‌నగర్‌లో మజీద్ ఈ బిలాల్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న కార్పోరేటర్ సిఎన్‌రెడ్డి.

యూసుఫ్‌గూడ, మార్చి 22, ప్రభాతవార్త : ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ ఉపవాసాల నేపథ్యంలో రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలోని మజీద్ ఈ బిలాల్ సభ్యులు నిర్వహించిన ఇఫ్తార్ విందులో కార్పోరేటర్ సిఎన్‌రెడ్డి, చిన్న శ్రీశైలం యాదవ్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలు చేస్తారని రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించు కోవాలన్నారు. ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అజీజ్ హుస్సేన్, మహ్మద్ ఇమ్రాన్, సోను, సర్వర్, షేయేబ్, అబ్రార్,నాయకులు ఎక్బాల్, మన్సూర్, మహ్మద్‌హైమద్, తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ సోసైటీ సమస్యల పరిష్కారానికి కృషి

రహమత్ నగర్‌లోని హౌసింగ్ సొసైటీలో నెలకొన్న సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని డివిజన్ కార్పోరేటర్ సిఎన్ రెడ్డి అన్నారు. శనివారం కార్పోరేటర్ కార్యాలయంలో హౌసింగ్ సోసైటీ సభ్యులు కార్పోరేటర్‌ను కలిసి స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి వాటి పరిష్కారానికి తగిన విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

శాస్త్రీయ నృత్యాలకు కళాకారులకు అలంకరణ ముఖ్యం

శిక్షణా శిబిరానికి హాజరైన యువకళాకారులతో వసుంధర, సుధామాల, విజయకుమార్, శర్మ తదితర అతిథులు

నాంపల్లి, మార్చి 22 ప్రభాతవార్త : భారతీయ శాస్త్రీయ తదితర నృత్యరీతులు, ఆయా కళాకారులకు రూపాలంకరణ, కేశాలంకరణ ఎంతో ముఖ్యమైనవని తెలంగాణ రాష్ట్ర ఖజానా లెక్కలశాఖ ఉపసంచాలకురాలు జి.వసుంధర అన్నారు. శ్రీకృష్ణదేవరాయ తెలుగుభాషా నిలయంలో శనివారం ఉదయం నవ్యనాటక సమితి ఆధ్వర్యంలో రెండురోజులపాటు నిర్వహిస్తున్న రూపసజ్జ రూపాలంకరణ శిక్షణా శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె ప్రముఖ నృత్యగురువులు నిష్టల సుధామాల, మధుమతి కులకర్ణి, సమితి అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, బి.సుదర్శన్, పిఆర్ఓ శర్మ, కన్నారావు తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. ఏదైనా నృత్యప్రదర్శన రక్తికట్టించాలంటే సరైన ఆహార్యం, అలంకరణలు చాలా అవసరమన్నారు. సంస్థ గత ఆరున్నర దశాబ్దాలుగా నృత్య సంగీత కళాకారులకు ఉపయుక్త కార్యక్రమాలు నిర్వహించడం శ్లాఘనీయమని, ఈ శిబిరంలో పాల్గొంటున్న యువకళాకారులందరూ భవిష్యత్తులో గొప్పగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శిక్షణనిస్తున్న నిష్ణాతుడు బొమ్మ సుదర్శన్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం సుదర్శన్ శిబిరంలో బోధించే ముఖ్యాంశాలను యువకళాకారులకు సవివరపరిచారు.

రాజకీయంగా ఎదిగినప్పుడే ఏకులానికైనా గుర్తింపు
-విశ్రాంత ఐపీఎస్ పూర్ణచందర్ రావు

శాలివాహన చిత్రపటానిని నివాళ్లు అర్పిస్తున్న పూర్ణచందర్‌రావు, సూర్యారావు, డా.రవిశంకర్, లక్ష్మీనారాయణ తదితరులు

హైదరాబాద్, మార్చి 22,ప్రభాతవార్త:

రాజకీయంగా ఎదిగినప్పుడే ఏకులానికైనా సమాజంలో గుర్తింపు వస్తుందని విశ్రాంత ఐపిఎస్ జె.పూర్ణచందర్‌రావు అన్నారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ కుమ్మర శాలివాహన ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డా.రవిశంకర్, ఉపాధ్యక్షులు సంగెం సూర్యారావుల ఆధ్వర్యంలో శాలివాహన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీనికి పూర్ణచందర్ రావు ముఖ్యఅతిధిగా హాజరై శాలివాహన చక్రవర్తి వంశస్తులైన కుమ్మరులు రాజకీయంగా ఎదగాలని అప్పుడే తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. రాష్ట్రంలో సరిగ్గాలక్ష మంది లేని వెలమలు 13మంది ఎమ్మెల్యేలుగా ఉంటే దాదాపు 40 లక్షలు ఉన్న కుమ్మరులల్లో ఒక్కరూ ఎన్నిక కాకపోవడం శోచనీయమన్నారు. కుమ్మరులు రాజకీయంగా ముందుకువెళ్లే సమయంలో ఇతర బిసికులాలను కులుపుకుని రాజకీయంగా చైతన్యం పొందాలని సూచించారు. డా.రవిశంకర్,సంగెం సూర్యారావులు మాట్లాడుతూ కుమ్మరులకు జరగుతున్న అన్యాయాలపై త్వరలో లక్ష మందితో కుమ్మరుల మహా సభ జరుపనున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె.లక్ష్మీ నారాయణ, కోశాధికారి నిమ్మలూరు శ్రీనివాసరావు,గౌరవాధ్యక్షులు కే దశరథరావు, నాయకులు నగేష్, సత్యనారాయణ, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

సంజీవరెడ్డి నగర్,మార్చి 22 ప్రభాతవార్త:

ఎస్ఆర్ నగర్ పోలీస్టేషన్ పరిధిలోని న్యాయర్ సితారా హోటల్ గ్రీన్ ల్యాండ్ సిగ్నల్ వద్ద ఫిల్లర్ నెం ఏ 1417 వద్ద నీలి రంగు దుస్తులు ధరించిన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అచూకీ తెలిసిన వారు ఎస్ఆర్‌నగర్ పోలీసులను సంప్రదించాలని కోరారు.

ఎఐ వైపు దేశం పరుగులు తీస్తోంది
- తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.బాలకృష్ణారెడ్డి

ఉన్నత విద్యాలో ఏఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్రా అంశంపై రెండు రోజులు జాతీయ సదస్సును ప్రారంభిస్

సొంత నిధులతో పవర్ బోరు వాల్స్ మరమ్మతులు

మల్కాజిగిరి మార్చి22,ప్రభాతవార్త : మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతమ్ నగర్ డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నానని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు. శనివారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ లో ఆమె పర్యటించారు ఈ సందర్భంగా పాడైపోయిన పవర్ బోల్ బాల్స్ ను తన సొంత నిధులతో ఆమె మరమతులు చేయించి బోర్ వాటర్ అందరికి ఎలా చర్యలు తీసుకున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్ పార్టీ నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే సమీక్ష

మల్కాజిగిరి మార్చి22,ప్రభాతవార్త : మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా కింది అంశాలపై చర్చించారు.సింగిల్ ఫేస్ విద్యుత్ కనెక్షన్లను త్రీ ఫేస్‌కు మార్చడం.అవసరమైన ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయడం.నీటి నిల్వలు, మురుగునీటి పారుదల కోసం బాక్స్ డ్రైన్ల నిర్మాణం.వేసవి కాలంలో మంచినీటి సరఫరా నిలకడగా ఉండేలా అధికారులతో సమీక్ష నిర్వహించడం.కొత్త రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ అవసరాలను గుర్తించి ప్రతిపాదనలు రూపొందించడం. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తిచేసేందుకు కృషి చేయాలని నాయకులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయశాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కి గౌడ్, సునీత రాము యాదవ్, సీనియర్ నాయకులు రావుల అంజయ్య, పరశురామ్ రెడ్డి,డొలి రమేష్, ఢిల్లీ పరమేశ్, వాసగోని శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, సిద్దిరాములు, చిన్న యాదవ్, వెంకటేష్ యాదవ్, బైరి అనిల్,శోభన్, సందీప్ యాదవ్ నవీణ్యదబ్ శరణ్ గిరి , సతీష్, తదితరుల ఉన్నారు.

కరెస్పాండెంట్‌కు యాంటీ నార్కోటిక్ బ్యూరో ప్రశంసాపత్రం

శశాంక్ కు ప్రశంసా పత్రం అందజేస్తున్న పోలీసు అధికారులు

వనస్థలిపురం. మార్చి.22.ప్రభాతవార్త : మాదకద్రవ్యాల నియంత్రణలో అవగాహన పెంపొందించేందుకు తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో వైదేహి నగర్ , వనస్థలిపురం లోని లిటిల్ ఫ్లవర్ గ్రామర్ స్కూల్ కరెస్పాండెంట్ శశాంక్ పాలోజు కుసర్టిఫికెట్ ప్రదానం జరిగింది.ఈ కార్యక్రమంలో యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య , సీతారాం ,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మాదకద్రవ్యాల ప్రభావం, వాటి నియంత్రణలో విద్యాసంస్థల పాత్ర వంటి కీలక అంశాలపై చర్చించడంతో పాటు, విద్యార్థులకు సరైన దిశానిర్దేశం అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మార్గదర్శకాలు అందించారు.ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్ గ్రామర్ స్కూల్ కరెస్పాండెంట్ మాట్లాడుతూ...యువత భవిష్యత్తును రక్షించడం అందరి బాధ్యతని పేర్కొన్నారు.విద్యార్థుల్లో మాదకద్రవ్యాల పై అవగాహన పెంచేందుకు తమ సంస్థ కట్టుబడి ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమం ద్వారా, విద్యాసంస్థలు మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమంలో కీలక పాత్ర పోషించాలి అనే సంకల్పాన్ని కొత్తగా ప్రేరేపించారు.

బిజెపిని బలోపేతం చేయడానికి కృషి : కార్పొరేటర్

గౌర దేవేందర్‌ను సన్మానిస్తున్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ తదితరులు

మలక్ పేట ,మార్చి 22, ప్రభాతవార్త : బిజెపి పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని ముసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా నూతనంగా నియమితులైన గౌర దేవేందర్ ను కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి నాయకులు, కార్యకర్తలతో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీ పార్టీ కోసం శ్రమించే వారికి ఎల్లప్పుడూ పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ కోసం తమ వంతు సేవలను అందించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరి సురేందర్, కొంగర ప్రవీణ్, కొప్పుల దినేష్, సంతోష్, పరుశురాం, ఉమేష్ పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు

ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన చేగురి వెంకటరమణ తదితరులు

మలక్ పేట ,మార్చి 22, ప్రభాతవార్త : ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని తెలంగాణ చాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్ అధ్యక్షుడు చేగురి వెంకటరమణ పేర్కొన్నారు. మలక్ పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్లో తెలంగాణ చాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్ అధ్యక్షుడు చేగురి వెంకటరమణ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయగా, ఇఫ్తార్ విందుకు పలువురు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపాలన్నారు. అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి ఉత్సవాలను జరుపుకోవడంతో మతసామరస్యం వెల్లి విరుస్తుందని పేర్కొన్నారు. ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను జరుపుకోవడం అభినందనీయమని తెలిపారు. మార్కెట్లో వ్యాపారస్తులందరూ కలిసిమెలిసి పండుగలను జరుపుకోవడం ఆనవాయితీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు దుగ్గు విజయ్, వెంకటేష్, సురేష్, సత్యలింగం, దుగ్గు విజయ్, టి.అనిల్, మారెప్ప రాజు, మహమ్మద్ ముజఫర్, మహమ్మద్ షరీఫ్, మహమ్మద్ ఖలీం, మహమ్మద్ నసిర్, మహమ్మద్ వజీర్, మహమ్మద్ ఉస్మాన్, షేక్ ఖుద్దూస్ , బాలకిషన్ , ఎం.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సుధీర్ రెడ్డి ఎమ్మెల్యే గా కొనసాగే అర్హత లేదు : బెల్లయ్య నాయక్

వనస్థలిపురం. మార్చి.22.ప్రభాతవార్త : అహంకారంతో గిరిజన మహిళా కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసి తీవ్రంగా అవమానించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి ఎమ్మెల్యేగా కొనసాగే అర్హత లేదని, వెంటనే రాజీనామా చేయాలని తెలంగాణ ట్రైబల్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ బెల్లయ్య నాయక్ డిమాండ్ చేశారు. బానోతు సుజాత నాయక్ గారి నివాసానికి వచ్చిన బెల్లయ్య నాయక్ ఆమెను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం, పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మీడియాతో బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ.. రాజ్యాంగం పై ప్రమాణం చేసిన సుధీర్ రెడ్డి.. మహిళల పట్ల ఇంత చులకన భావంతో, వివక్షపూరితంగా మాట్లాడడం దుర్మార్గమన్నారు. మహిళల పట్ల గౌరవం, సమాన భావన సుధీర్ రెడ్డికి లేదని, గిరిజన మహిళ అంటే ఇంత చులకన భావమా ? అని ప్రశ్నించారు. "నీవు చాలా తప్పు చేశావు.. ప్రజాప్రతినిధిగా ప్రజా జీవితాలను మార్చాల్సిన నీవు ఇంత నీచంగా మాట్లాడావు. నీకు నైతిక విలువలు ఉంటే వెంటనే రాజీనామా చేయాలఖిఖిని

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బెల్లయ్య నాయక్.

డిమాండ్ చేశారు. మహిళల పట్ల ఏమాత్రం గౌరవం ఉన్నా వెంటనే క్షమాపణలు చెప్పాలి అని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బుడ్డా సత్యనారాయణ, పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, ఎస్టీ సెల్ ఎల్బీనగర్ అధ్యక్షులు రమేష్ నాయక్, నాయకులు దేరంగుల కృష్ణ, గౌని నరసింహా గౌడ్, రమేష్ నాయక్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, దుర్గారెడ్డి, మహిళా నాయకురాళ్లు రాజేశ్వరి, అనసూయ, లతా గౌడ్, కవిత, భాను, మణి శ్రీ, జంగయ్య యాదవ్, తోకటి కిరణ్, సీతారాం, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

అల్మాస్‌గూడ-గుర్రంగూడ అధ్వాన్న రహదారిని బాగు చేయించండి

-కెఎల్ఆర్‌కు కాంగ్రెస్ నేత నవారు మల్లారెడ్డి, కాలనీవాసుల వినతి

సరూర్‌నగర్, మార్చి 22 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మెట్రో వాటర్ పైప్‌లైన్ పనుల కోసం తవ్వకాల వల్ల అధ్వాన్నంగా మారిన అల్మాస్‌గూడ నుండి గుర్రంగూడ వెళ్లే ప్రధాన రహదారిని పునర్నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని అల్మాస్‌గూడకు చెందిన కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం ఆయన గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, అధ్వాన్న రోడ్డు ప్రభావిత కాలనీవాసులతో కలిసి తుక్కుగూడలోని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కేంద్ర కార్యాలయానికి తరలివెళ్ళిన మల్లారెడ్డి అక్కడ కెఎల్ఆర్‌ను కలిసి ఒక వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన అధ్వాన్న రహదారుల సమస్యను కెఎల్ఆర్‌కు వివరించారు. 26వ డివిజన్ అల్మాస్‌గూడ శివాలయం నుండి శ్రీశ్రీహోమ్స్, న్యూ తిరుమలనగర్, హనుమాన్‌నగర్, ఎంఆర్ఆర్ కాలనీ, శ్రీసాయిహోమ్స్, 24వ డివిజన్ వెంకటేశ్వర కాలనీ, ఎఆర్‌సిఆర్ కాలనీ, విశాఖనగర్, జయశంకర్ కాలనీ, వైఎస్ఆర్‌నగర్ ఉన్న ప్రధాన రోడ్డును దాదాపు రెండు సంవత్సరాల క్రితం మెట్రో వాటర్ పైప్‌లైన్ల ఏర్పాటు కోసం తవ్వారని వివరించారు. అయితే పనులు పూర్తయినా సంబంధిత కాంట్రాక్టర్ రోడ్డుకు మరమ్మతులు చేయకుండా వదిలివేయడంతో సదరు రహదారి మొత్తం గుంతలమయంగా మారి అధ్వాన్నంగా తయారైందనీ దీంతో ఈ ప్రాంతం నుండి వెళ్లే వాహనచోదకులు, కాలనీల ప్రజలు నరకయాతన పడుతున్నారని తెలిపారు. అల్మాస్‌గూడ, గుర్రంగూడ గ్రామాల మధ్య లింక్ రోడ్డు అయిన ఈ ప్రధాన రహదారి విషయమై కార్పొరేషన్‌కు ఎన్ని సార్లు దృష్టికి తీసుకెళ్ళినా పట్టించుకోలేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. ప్రజా ఇబ్బందుల దృష్ట్యా ఈ ప్రధాన రహదారిని బాగు చేయించాలని ఆయన కెఎల్ఆర్‌ను కోరారు. ఈ మేరకు స్పందించిన కెఎల్ఆర్ సంబంధిత కార్పొరేషన్ స్పెషలాఫీసర్, కమీషనర్‌లతో స్వయంగా మాట్లాడి రహదారుల మరమ్మతులు చేయిస్తానని హామీనిచ్చారు. కెఎల్ఆర్‌ను కలిసిన వారిలో మల్లారెడ్డితో పాటు శ్రీహిల్స్ కాలనీ అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్‌గౌడ్, శ్రీశ్రీ హోమ్స్ ప్రధాన కార్యదర్శి పి.లక్ష్మీనర్సింహారెడ్డి, మల్‌రెడ్డి రాంరెడ్డినగర్ అధ్యక్షుడు, వివిధ కాలనీలకు చెందిన ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు డి.శ్రీనుగౌడ్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కెఎల్ఆర్‌కు వినతి పత్రం ఇస్తున్న నవారు మల్లారెడ్డి తదితరులు

ఉప్పల్ ఎలివెటెడ్ కారిడార్ నిర్మాణంలో కేంద్ర, రాష్ట్రాల నిర్లక్ష్యం

-ప్రజల ప్రాణాలు పట్టించుకోరా..నారపల్లి నుంచి పాదయాత్ర

ఉప్పల్, మార్చి 22 ప్రభాతవార్త : ఉప్పల్ నుంచి నారపల్లి వరకు నిర్మిస్తున్న ఎలివెటెడ్ కారిడార్ నిర్మాణం విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని సిపిఎం రాష్ట్ర నాయకులు డిజి నరసింహారావు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఉప్పల్ ఎలివెటెడ్ కారిడార్ పనులు పూర్తి చేయాలని కోరుతూ సిపిఐ(ఎం) మేడ్చల్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో చెంగిచెర్ల చౌరస్తా నుంచి ఉప్పల్ రింగ్‌రోడ్డు వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ఉప్పల్ చౌరస్తాలో పాదయాత్ర ముగింపు సభలో సిపిఎం రాష్ట్ర నాయకులు డిజి నరసింహారావు, జిల్లా కార్యదర్శి సత్యం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోమటి రవి, చంద్రశేఖర్, అశోక్, ఎం.వినోద, శ్రీనివాస్, రాజశేఖర్, జె.వెంకన్న, సృజన తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై చిన్నచూపు చూస్తుందని ఆరోపించారు. ప్రజల ప్రాణాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటం ఆడుతున్నాయని, నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోకపోవడం దుర్మాగం అన్నారు. స్థానిక ఎంపి ఈటల రాజేందర్ కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకుని పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో పోరాటాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సిపిఎం పాదయాత్ర భారీ ఎత్తున సాగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఉప్పల్, రామంతాపూర్, ఘట్‌కేసర్, హబ్సిగూడ ప్రాంతాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పూర్తి చేయాలని పాదయాత్ర నిర్వహిస్తున్న సిపిఎం రాష్ట్ర నాయకులు డిజి నరసింహారావు, సత్యం, కోమటి రవి తదితరులు

బిజెపికి ఉప్పల్ డివిజన్ నేతల రాజీనామా

ఉప్పల్, మార్చి 22 ప్రభాతవార్త : ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడి ఎన్నికలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపిస్తూ ఉప్పల్ డివిజన్‌కు చెందిన పలువురు బిజెపి సీనియర్ నేతలు శనివారం పార్టీ పదవులకు రాజీనామా చేశారు. ఈ మేరకు తమ రాజీనామాలను బిజెపి ఎన్నికల అధికారి యెండల లక్ష్మినారాయణ, బిజెపి సంఘటన్ కార్యదర్శి చంద్రశేఖర్‌జీ, ఇంచార్జీ అధ్యక్షుడు మల్లారెడ్డి, ఎంపి ఈటల రాజేందర్‌లకు పంపించారు. ఈసందర్భంగా ఉప్పల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బిజెపి సీనియర్ నేతలు గొరిగె కృష్ణ, మహంకాళి లక్ష్మణ్, రావుల బాలకృష్ణగౌడ్, రెడ్డిగారి దేవేందర్‌రెడ్డి, బొంగు రమేష్‌గౌడ్, కొల్లు బాలరాజు, రెవల్లి రాజు, ఏసూరి యాదగిరి, సింగారం కార్తీక్, బోరంపేట మురళీకృష్ణ, వర్కల రాజేందర్‌గౌడ్, దువ్వాల రమేష్, ఈగ లక్ష్మినారాయణ, నవీన్‌గౌడ్, శంకర్‌గుప్త, ఎర్ర శ్రీనివాస్, రాకేష్‌గౌడ్, గొరిగె వెంకటేష్, రావుల అఖిలేష్ గౌడ్, గొరిగె శ్రీకాంత్, విజయ్‌గౌడ్, జ్యోతి, మేనక, ప్రసాద్, సంపత్, గోపికృష్ణ, హరిశంకర్, భరత్, వెంకటేష్, ప్రశాంత్‌రెడ్డిలు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ అధ్యక్షుని ఎంపికలో సీనియర్లను పరిగణలోకి తీసుకోలేదని, పార్టీ ప్రకటించిన డివిజన్ అధ్యక్షుడి ఎంపిక అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. నామినేషన్ ప్రక్రియ జరిగిన రోజు కూడా సంబంధిత వ్యక్తి హాజరుకాలేదని, ఎన్నికలలో భాగమైన బూత్ కమిటి అధ్యక్షులు జాబితాలు జారీ చేయలేదన్నారు. ఎన్నికల అధికారిని బెదిరించి కొందరు ప్రభావితం చేసి ఎన్నికలు చేశారని ఆరోపించారు. పార్టీ నియమావళికి విరుద్ధంగా జరిగిన ఎన్నికలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

సుదర్శన హోమంలో పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్

నేరెడ్ మెట్, మార్చి 22,ప్రభాతవార్త : నేరెడ్ మెట్ డివిజన్ లోని అమ్ముగూడ శక్తి నగర్ లో ఉన్న నర్సింహ సరస్వతి ఆశ్రమంలో సుదర్శన హోమం లో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గం లో ఉన్న పెండింగ్ సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.బీజేపీ సీనియర్ నాయకుడు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి తో కలసి త్వరలో డివిజన్‌లో పర్యాటించి పెండింగ్‌లో ఉన్న పనులు, ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో బిజెవైఎం భాను ప్రకాష్,మహిపాల్ రెడ్డి ,అధ్యక్షుడు ఆదిత్య, సత్యనారాయణ, అకారం సాయి, సుధాకర్, శర్మ, పరాస్ జైన్, ఆల్బర్ట్ పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలతో నీటి సంరక్షణ : కక్కిరేణి చేతన

హబ్సిగూడలో ఇంకుడు గుంతలలో మట్టి వేస్తున్న కార్పొరేటర్ కక్కిరేణి చేతన తదితరులు

ఉప్పల్, మార్చి 22 ప్రభాతవార్త : హబ్సిగూడ డివిజన్‌లోని వసంత విహార్ కాలనీలో ఇంకుడు గుంతల నిర్మాణానికి తగు చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ కక్కిరేణి చేతన పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం శనివారం డివిజన్ పరిధిలోని వసంత విహార్ కాలనీలో ఇంకుడు గుంతలలో పేరుకునిపోయిన చెత్తాచెదారం తొలగించి ఇసుక, కంకర వేసి వర్షం నీరు నిల్వ ఉండే విధంగా పనులు చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ చేతన మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు ఇంకుడు గుంతలలోకి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం రజనీకాంత్‌రెడ్డి, ఎఇ శ్రీలత, బిజెపి నేతలు సంజయ్‌పటేల్, రంగ రవి, హేమంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

నీటి ప్రాముఖ్యతపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

లార్డ్స్ పాఠశాలలో ఇంకుడు గుంతను పరిశీలిస్తున్న వాటర్ వర్క్స్ జిఎం శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ మేనేజర్ సరిత

సరూర్‌నగర్, మార్చి 22 ప్రభాతవార్త: నీటి ప్రాముఖ్యతపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని మెట్రో వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. బడంగ్‌పేట్‌లోని లార్డ్స్ ఒలంపియాడ్ పాఠశాలలో మెట్రో వాటర్ వర్క్స్ సహకారంతో గాయత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి ప్రాధాన్యతపై అవగాహన కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థులకు సకల జీవులకు ప్రాణాధారమైన నీటి ఆవశ్యకత, ప్రాముఖ్యత గురించి వివరించి నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. డిప్యూటీ మేనేజర్ సరిత మాట్లాడుతూ ప్రతి ఇంటి ముందు ఇంకుడు గుంతలు నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ ఛైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ ఛైర్మన్ బెర్లు శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్ సిద్దాల శ్రీలత, గాయత్రీ ఫౌండేషన్ సిఇఒ రవికుమార్, లార్డ్స్ ఒలంపియాడ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమానికి కృషి

- ఎమ్మెల్యే బలాల

రేషన్ కిట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే అహ్మద్ బలాల, నాయకులు అబ్రార్ తదితరులు

మలక్ పేట ,మార్చి 22, ప్రభాతవార్త: పేద ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమాన్ని కృషి చేస్తున్నామని మలక్ పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. అజంపుర రషీద్ ఫంక్షన్ హాల్ లో రంజాన్ పండుగను పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే అహ్మద్ బలాల ముఖ్యఅతిథిగా హాజరై అజంపుర డివిజన్ ఎంఐఎం నాయకుడు అబ్రార్ తో కలిసి ప్రజలకు రేషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ కలిసిమెలిసి పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలీం, హాజీ, కైసర్ తదితరులు పాల్గొన్నారు.

29న తుర్కయంజాల్‌లో మాంస వ్యర్థాలకు వేలం : కమిషనర్

తుర్కయంజాల్ మార్చి 22,ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని చికెన్ మరియు ఇతర మాంస వ్యర్థాల సేకరణకు ఈనెల 29న, బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు తుర్కయంజాల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో పాల్గొను వారు 20,000/ రూపాయల డి.డిని "కమిషనర్ తుర్కయంజాల్ పురపాలక సంఘం" పేరిట చెల్లించి, సంబంధిత పత్రాలను ఈ నెల 28, లోపు సమర్పించాలని కోరారు. కనీస నిర్ణాయక విలువ 05 లక్షల రూపాయలు ఉన్నట్లు నిబంధనలకు లోబడి వ్యర్థాలను స్వీకరించి, ప్రాసెసింగ్ పరిశ్రమలకు తరలించాలన్నారు, లేని యెడల వేలం రద్దు చేయబడుతుందన్నారు. వేలం పాటలో పాల్గొనువారు తుర్కయంజాల్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఇతర వివరాలకు 9966995842, 9014491650 మొబైల్ నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్ రెడ్డి, పారిశుద్ధ్య ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, పర్యావరణ ఇంజనీర్ హరీష్ మరియు జవాన్లు తెలిపారు.

ఆర్‌టిసి కాలనీలో దశల వారిగా అభివృద్ధి పనులు : కార్పొరేటర్ రాగుల

కార్పొరేటర్‌ను సన్మానిస్తున్న సంక్షేమ సంఘం నాయకులు

వనస్థలిపురం. మార్చి.22.ప్రభాతవార్త : డివిజన్ పరిధిలోని ఆర్.టి. సి.కాలనీలో దశల వారి గా అభివృద్ధి పనులు చేపట్టి, మూడు నెలల్లో అన్ని పనులు పూర్తి చేస్తామని వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. శనివారం కాలనీలో 56 లక్షల తో నిర్మించనున్న రోడ్డు ను కాలనీవాసుల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో మిగిలిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కార్పొరేటర్ ను కోరారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ మూడు నెలల్లో మిగిలిన అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే ,పరిస్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి నందులకు కార్పొరేటర్ ను కాలనీవాసులు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు ముకుంద రాజ్,జైపాల్ రెడ్డి,క్రాంతికుమార్,అరుణకుమార్, పాపిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, నారాయణ,దశరథ, ప్రవీణ్, వెంకన్న గౌడ్, అధికారులు విగ్నేశ్వర్,శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో అంగన్‌వాడి కేంద్రాన్ని నిర్మించాలి

న- కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి

మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి

సైదాబాద్, మార్చి 22 ప్రభాతవార్త: శంకేశ్వర్ బజార్ లోని ప్రభుత్వ స్థలంలో అంగన్‌వాడి కేంద్రాన్ని నిర్మించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి కోరారు. ప్రస్తుతం శంకేశ్వర్ బజార్ అంగన్‌వాడి కేంద